# 47

# పరిపూర్ణమైన ఏర్పాటు - అయితే ఏమయ్యింది?

## (10:14-21)

పరిపూర్ణంగా ఉన్నట్టు కన్పించిన ప్రణాళిక - ఆచరించలేని ప్రణాళిక - నీవు ఎప్పుడైనా ఒక ప్లాన్ వేశావా? కావలసిన మెటీరియల్ నీవు సంపాదించలేకపోయి ఉండవచ్చు. ఇతరుల సహాయం మీద నీవు లెక్క వేసికొనియుండగా, వారు తమ భాగం చేయడంలో తప్పిపోయి ఉండవచ్చు. నీవు ఏర్పాటు చేసికొన్న ప్లాన్ను నీవు జరిగించలేవన్నట్టు నీకు నీవే కనుగొనియుండవచ్చు. నేను ప్లాన్ వేసికొనేవాడనే; కాని ఏదో యొక కారణాన్ని బట్టి, నా ఆరంభపు ఏర్పాట్లను నేను నెరవేర్చలేనట్టు, అది పని చేయదన్నట్టు తరచుగా నేను కనుగొన్నాను (అది ప్లాన్ A). అప్పుడు, నేను ప్లాను B, C లేక Dకి మార్చుకున్నాను.

ఇంతమట్టుకు మన స్టడీస్‌లో, నీతిమంతులుగా తీర్చబడడం విశ్వాసం మీద ఆధారపడియేనని పౌలు మరల మరల నొక్కి చెప్పుతున్నట్టు మనం చూచాం - అయితే ఏ సంఘటనల క్రమం విశ్వాసాన్ని తెస్తుంది? రోమా 10 యొక్క చివరి భాగంలో, ప్రజల హృదయాల్లో విశ్వాసాన్ని పుట్టించే దేవుని ఏర్పాటును పౌలు అవుట్‌లైన్ వేశాడు. అది దేవుని ఏర్పాటైయున్నందున, అది తప్పక పరిపూర్ణమైన (ప్లాన్) ఏర్పాటైయుండాలి. అది ఒక ప్రశ్నను రేపుతుంది. అది పరిపూర్ణమైనదైతే, ప్రతి ఒక్కడు ఎందుకు నమ్మడం లేదు? అందుకు జవాబేమంటే, ఆ ఏర్పాటులో మానవ ప్రమేయం ఉంది. దేవుని (ప్లాన్) ఏర్పాటు పరిపూర్ణమయ్యిందే గాని, దాన్ని అంగీకరించుమని ఆయన ఎవనిని బలవంతం చేయడు. ప్రజలు దాన్ని నిరాకరించగలరు, నిరాకరిస్తున్నారు.

మన మూల వాక్యంలో, ప్రత్యేకించి యూదులు దేవుని ఏర్పాటును నిరాకరించిన విషయాన్ని పౌలు చర్చించాడు. ఏదియెలాగున్నా, ఈ లేఖన భాగం మనం చదువుతుండగా, మన ఆలోచన కేవలం ఇశ్రాయేలుకు మాత్రమే పరిమితి చేయకూడదు. ఈ వచనాలలో మనకందరికి పాఠాలున్నాయి.

## దేవుని ఏర్పాటు ఉంది (10:14-17)

**పరిపూర్ణమైన ఏర్పాటు (14-17 వచనాలు)**

రోమా 10 యొక్క గత భాగాన్ని ఈ ప్రతిపాదనతో ముగించబడింది: “యూదుడని

గ్రీసు దేశస్థుడని భేదము లేదు; ఒక్క ప్రభువే అందరికి ప్రభువైయుండి, తనకు ప్రార్థన చేయువారందరి యెడల కృప చూపుటకు ఐశ్వర్యవంతుడైయున్నాడు. ఎందుకనగా, '**ప్రభువు** నామమునుబట్టి ప్రార్థనచేయువాడెవడో వాడు రక్షింపబడును' " (12, 13 వచనాలు). "ప్రభువు నామమునుబట్టి ప్రార్థన చేయు" అవసరతలో ఆరంభించి, దేవునిచే ఆరంభింపబడిన క్రమాన్ని తిరుగ త్రిప్పి పౌలు అవుట్‌లైన్ చేశాడు: "వారు విశ్వసింపని వానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? విననివానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు? ప్రకటించువారు పంపబడని యెడల ఎట్లు ప్రకటించుదురు?" (14, 15ఎ వచనాలు). ఈ ప్రశ్నలలో ప్రతిదానికి గుప్తమైయున్న జవాబు "వారు చేయలేరు." పౌలు తన ప్రశ్నలను ఈ మాటలతో వెంబడించాడు:

> "ఇందు విషయమై, ఉత్తమమైనవాటిని గూర్చిన సువార్త ప్రకటించువారి పాదములెంతో సుందరమైనవి" అని వ్రాయబడియున్నది!
>
> అయినను అందరు సువార్తకు లోబడలేదు, "**ప్రభువా,** మేము తెలియజేసిన సమాచారమెవడు నమ్మెను?" అని యెషయా చెప్పుచున్నాడు గదా? కాగా వినుటవలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును (15బి-17 వచనాలు).

రోమా 10:14-17లో, మానవాళిని రక్షించుటకొరకైన దేవుని సంకల్పము యొక్క ప్రాథమిక విషయాలు మనం కనుగొంటాం. సంకల్పానికి అవసరమైనవి ఏవో వీక్షించడానికి కొద్ది క్షణాలు తీసికొందాం. మన అవుట్‌లైనుకు వచనాలు 14, 15లను ప్రాథమికంగా వాడుకొందాం. మూల వాక్యం యొక్క అమరికను తిప్పివేసి కాలక్రమం యొక్క క్రమంలో ఉంచుదాం.

(1) దైవికమైన ఆదేశంతో దేవుని ప్లాన్ ఆరంభమౌతుంది. 15ఎ వచనంలో మనం యిలా చదువుతాం, "ప్రకటించువారు పంపబడనియెడల ఎట్లు ప్రకటించుదురు?" (నొక్కి చెప్పింది నాది). మిషినెరి ప్రయాస సందర్భంలో మనం తరచుగా ఈ ప్రశ్నను ఉపయోగిస్తాం: "[ఫలాని దేశంలో] [మనచే] వారు పంపబడనియెడల వారెట్లు ప్రకటించుదురు?" ఇది చెల్లుబడి అయ్యే అవసరమైన ప్రశ్నయే. అయితే పౌలు అడిగినదానిలో ప్రాథమిక ఒత్తిడి దానిమీద కాదు. దేవుడు వారి రక్షణ కొరకై ప్రతి విధమైన ఏర్పాటును చేశాడు గనుక యూదులు నిరుత్తరులైయున్నారు. సందర్భంలో, ప్రశ్న యొక్క అర్థమేమంటే - "వారు దేవునిచే పంపబడకుంటే ఎలా ప్రకటిస్తారు - వారికి దైవికమైన ఆదేశం లేకుంటే వారెట్లు ప్రకటిస్తారు?" అనేది.

"పంపబడిన" అనే పదం *apostello*నుండి తెనిగింపబడింది, దానికి "పంపబడిన వారు" అని అర్థం యిస్తుంది (*apo* అంటే "నుండి").[1] *Apostello* అనేది "అపొస్తలుడనే" దానికి క్రియా వాచకమైయుంది. పౌలును, యితర అపొస్తలులును ప్రభువునొద్దనుండి ప్రత్యేకమైన ఆదేశాన్ని, వెళ్లి సువార్త ప్రకటించడానికి, పొందారు. అయితే *apostello* అనేది ఆ కొద్దిమంది మనుష్యులకు మాత్రమే పరిమితి అయ్యింది కాదు. వెళ్లి ఉపదేశించడానికిని, ప్రకటించడానికిని దైవికమైన ఆదేశం నీకు, నాకు కూడ ఉంది.

అది దర్శనం ద్వారానో, “మెల్లని స్వరము ద్వారానో” వచ్చేది కాదు (1 రాజులు 19:12; KJV); కాని, మనకు అది రచనలోనే ఉంది:

> అయితే యేసు వారియొద్దకు వచ్చి, “పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు, నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగ సమాప్తివరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని” వారితో చెప్పెను (మత్తయి 28:18–20).

నశించినవారితో మనం సువార్తను పంచుకొనుచుండగా, ప్రభువు యొక్క సొంత అధికారపు ఆధారంతో మనం ఈ పని చేస్తున్నాం.

(2) దేవుని సంకల్పం యొక్క తరువాత మూల వస్తువు సువార్త ప్రకటన. మన మూల వాక్యానికి వెనుకకు వెళ్ళితే, “ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు?” అని చదువుతాం (రోమా 10:14సి; నొక్కి చెప్పింది నాది). ప్రకటించుట యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పే క్రొత్త నిబంధన మూల వాక్యాలలో యిది ఒకటి (1 కొరింథీయులకు 1:21; KJV). పౌలు తిమోతికి యిలా చెప్పాడు,

> దేవునియెదుటను సజీవులకును మృతులకును తీర్పు తీర్చు క్రీస్తుయేసు ఎదుటను, ఆయన ప్రత్యక్షతతోడు ఆయన రాజ్యముతోడు, నేను ఆనబెట్టి చెప్పునదేమనగా: వాక్యమును ప్రకటించుము; సమయమందును అసమయమందును ప్రయాసపడుము; సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము గద్దించుము బుద్ధి చెప్పుము (2 తిమోతి 4:1, 2; నొక్కి చెప్పింది నాది).

అయినా, రోమా 10:14లో (“సువార్తికుడు”) “ప్రసంగి” అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం ఆదివారము గాని యితర సమయాల్లో గాని ప్రసంగ వేదికపై నిలిచి ఆ హద్దుకి పరిమితియైన మనిషిని సూచించదు అని మనం అర్థం చేసికోవాలి. ఆ పదం *kerusso* అంటే, “ప్రకటించువాడు.”[2] “చాటించువాడు” అనేదానికి ప్రాథమిక అర్థం “పంపుటతో” సన్నిహితంగా కలిసియుంటుంది. మొదటి శతాబ్దపు ప్రకటించువాడు అధికారంలో ఉన్న ఒకరిచేత ఆ వర్తమానం అందించడానికి పంపబడినవాడు. చాటించువాడు గ్రామంలో తిరుగుతూ, తాను కలిసికొన్న ప్రతివానికి – గ్రామము రోడ్డు కలయికల్లో గాని లేక పట్టణపు మార్కెట్టు స్థలంలో మనుష్యులు గుమికూడిన చోట ప్రకటిస్తాడు. ప్రభువువారి గ్రేట్ కమీషన్ ఒక విధంగా, ప్రతి క్రైస్తవుని ప్రకటించు వానిగా పంపుతుంది. కొందరు బహిరంగంగాను, కొందరు వ్యక్తిగతంగాను ప్రకటిస్తారు. కాని మనలో ప్రతి ఒక్కరు దానిని పంచుకోవలసియుంది.

ఏదియెలాగున్నా, శక్తి ప్రకటించువానిలో లేదు; ఆ ప్రకటించే సందేశంలో ఉంది. దేవుని ఏర్పాటుకు సంబంధించి, యింతకు సందేశమేమి? అని వచనం 14 చెప్పడం

లేదు గాని, తరువాత వచనాలు చెప్పుతున్నాయి. NASBలో, 15, 16 వచనాలు (సువార్త) "శుభవార్త" అనే ప్రయోగం ఉపయోగించబడింది. గ్రీకులో వచనం 15 క్రియా రూపంలోను, వచనం 16లో నామవాచకంలోను ఉంది: *euangelion* "సువార్త' ' అనే పదం.[3] "... సువార్త ప్రకటించువారి పాదములెంతో సుందరమైనవి" అని KJV కూడ అంటుంది. "... అయినను అందరు సువార్తకు లోబడలేదు" (15బి, 16ఎ వచనాలు; నొక్కి చెప్పింది నాది). సువార్త యేసును గూర్చిన శుభవార్తయై ఉంది (1 కొరింథీయులకు 15:1-4 చూడు).

ఈ సందేశాన్ని వచనం 17 "క్రీస్తును గూర్చిన మాట"[4] అని అంది. క్రీస్తు ప్రకటించిన మాటను యిది సూచించవచ్చు (McCord) లేదా క్రీస్తును గూర్చిన వార్తయైయుండవచ్చు (CEV; CJB; NLT). క్రీస్తును గూర్చిన మాటలో వచనం 9లో ప్రస్తావించబడిన వాస్తవాలు చేర్చబడియుండవచ్చు: ఆయన ప్రభువు, దేవుడు ఆయనను మృతులలోనుండి లేపాడు. "క్రీస్తును గూర్చిన మాట" అనే ప్రయోగంలో పౌలు ఈ భావాలను కలిపియుండవచ్చు: "క్రీస్తును గూర్చిన మాటలో క్రీస్తు దాని విషయమును దాని కర్తయునైయుంటారు."[5]

"క్రీస్తును గూర్చిన మాట" అనేది ఎలా వ్యాఖ్యానించినా, క్రీస్తును ప్రకటించడం అనేదానిమీద నొక్కి చెప్పబడింది. "అయితే మన ప్రభువైన యేసుక్రీస్తు సిలువయందు తప్ప మరి దేనియందును అతిశయించుట నాకు దూరమవును గాక" అని పౌలు గలతీయులకు వ్రాస్తూ అన్నాడు (గలతీయులకు 6:14ఎ). "యేసుక్రీస్తును అనగా, సిలువవేయబడిన యేసుక్రీస్తును తప్ప, మరిదేనిని మీమధ్య నెరుగకుందునని నిశ్చయించుకొంటిని" అని పౌలు కొరింథీయులకు తెలిపాడు (1 కొరింథీయులకు 2:2). అంటే సిలువ కాకుండా మరి ఏ యితర అంశం మీద పౌలు ప్రసంగించ లేదని దాని భావం కాదు. (1) సిలువకు సంబంధం కలిగియున్నది తప్ప మరి దేనిని, (2) సిలువతో పోల్చితే తాను "ఎరిగిన" మరి దేనిని కాదని దాని అర్థం.

ప్రసంగించే, ఉపదేశించే మనం (అందులో ప్రతి క్రైస్తవుని చేర్చాలి) పౌలు వద్దనుండి నేర్చుకోవాలి. మన శ్రోతల హృదయాలలో విశ్వాసాన్ని నిలపాలంటే, క్రీస్తును, ఆయన సిలువ మరణాన్ని ప్రసంగించకుండ, ఉపదేశించకుండ ఉండకూడదు. "ఆ గొప్ప పాత గాథ" మన సందేశం యొక్క కేంద్రమైయుండకపోయినట్టయితే, అది సువార్త సందేశం కాదు.

ఈ శుభవార్తను మనం యితరులకు చెప్పినట్టయితే, మన దేహంలో రెండు అవయవాలు సుందరములైయున్నట్టు పౌలు అంటున్నాడు. మన ముఖాలు ఆకర్షణ లేనివి లేక మన దేహాలకు పరిపూర్ణత లేకపోవచ్చు; కాని మనకు సుందరములైన పాదములున్నట్టు పౌలు అంటున్నాడు: " 'ఇందు విషయమై - ఉత్తమమైనవాటిని గూర్చిన సువార్త ప్రకటించువారి పాదములెంతో సుందరమైనవి' అని వ్రాయబడి యున్నది" (15బి వచనం). పౌలు యెషయా 52:7నుండి కోట్ చేస్తున్నాడు, బబులోను చెరనుండి విడిపింపబడతారని చెరలోని యూదులకు శుభవార్తను తెచ్చేవారిని అది సూచించింది. పాప బంధకాలనుండి విడిపింపబడే సువార్తను నశించినవారికి

తెచ్చేవారికి పౌలు దీన్ని వర్తింపజేస్తున్నాడు.

నేను బాలుడుగా ఉన్నప్పుడు, రోమా 10:15లోని పౌలు మాటలు నాకు చిక్కుగా ఉండేవి. మొదటిగా, ఎందుకంటే, పాదములు దేహంలోని అవయవాలలో ఆకర్షణ మిక్కిలి తక్కువైనవైయుంటాయి. రెండవది, నేనెరిగిన ఎక్కువమంది సువార్తికులకు పెద్ద సైజు పాదాలు, వాటిని ఎవరు సుందరమైన పాదాలని వర్గీకరింపరు. తరువాత, ప్రకటించు వాని గూర్చిన భావనను నేర్చుకున్నాను. వర్తమానంతో ఒక చోటునుండి మరియొక చోటుకు వెళ్లే వర్తమానికుడు. ఆ చాటించేవాడు సువార్తను తీసికొని వచ్చినప్పుడు, చెప్పులు తొడుగుకొనిన అతని పాదాలు రోతగా, పగుళ్ళుగా, కాయలు కాసినవిగా, లేక అవి వాసన కూడ కొట్టవచ్చు - ఆ పాదాలు అతనిని తన శ్రోతల యొద్దకు కొనిపోయాయి. గనుక, వారికి, ఆ పాదములు "సుందరములైనవి." యెషయా నుండి ఈ కొటేషన్ను JB యిలా తర్జుమా చేసింది: "శుభవార్తను తెచ్చేవారి అడుగుల ధ్వని ఆహ్వానించు శబ్దమైయుంది."

(3) రక్షణ కొరకైన దేవుని సంకల్పములో మరియొక ముఖ్యాంశము గ్రహింపుతోను, అంగీకారంతోను వినడం. మన మూల వాక్యంలో యింకా వెనుకకు వెళ్ళితే మనకు ఈ ప్రశ్న ఉంది: "విననివానిని ఎట్లు విశ్వసించుదురు?" (14బి వచనం; నొక్కి చెప్పింది నాది). సువార్త ప్రకటించే బాధ్యత సువార్తికునిది, అయితే అతడెవరికి ప్రకటిస్తున్నాడో వారికి కూడ బాధ్యత ఉంది: వారు వినాలి. వచనం 17 యిలా అంటుంది, "కాగా వినుటవలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును." అంగీకరించే శ్రోతగా ఉండడంలోని ప్రాముఖ్యతను ప్రభువువారి "విత్తువాని ఉపమానం నొక్కి చెప్పుతుంది" (మత్తయి 13:3-9, 18-23).

అనేకమంది చదవడానికి వీలులేని దినాల్లో పౌలు వ్రాశాడు. పైగా, చేతిప్రతుల కాపీలు సాధారణమైనవారికి చాలా ఖరీదుగా ఉంటాయి. శుభవార్త జనులు వినకపోయి నట్టయితే, ఎక్కువమంది దాన్ని నేర్చుకొనియుండేవారు కారు. నేడైతే, అనేకులు చదువగలరు, గనుక దేవుని వాక్యం చదువుటవలన కూడ విశ్వాసం వస్తుంది (యోహాను 20:30, 31 చూడు). అయినప్పటికిని, వాక్యం వినడమనేది యింకను బలీయమైన ప్రభావాన్ని కలిగియుంటుంది. సువార్త యొక్క శక్తికి (రోమా 1:16 చూడు) దేవుడు చెప్పినది సత్యమని స్థిరపరచే సువార్తికుని ప్రభావం చేర్చబడుతున్నట్టుంటుంది.

వచనాలు 14, 17ల్లోని "విను," "వినుట," "వినెను" అనేవాటికి గ్రీకు పదాలు *akouo* రూపంనుండి వచ్చినవే - దీనినుండి "acoustic" అనే పదం వచ్చింది. ఈ వచనాలలోని "వినుట" అనే పదం శ్రోత యొక్క స్పృహలో మాట్లాడినది రిజిష్టర్ చేయడం అనే విధానాన్ని కేవలం సూచించదు. గ్రహింపుతోను, అంగీకారంతోను వినడం అని సందర్భం సూచిస్తుంది. తన ఉపదేశాన్ని నిరాకరించేవారిని గూర్చి ప్రభువైన యేసు పలికినప్పుడు, వారు వినుటమట్టుకు విందురు గాని గ్రహింపనే గ్రహింపరు అని ఆయన సూచించారు (మార్కు 4:12 చూడు).

దేవుని ఏర్పాటులోని ఈ భాగాన్ని మనం విడువక ముందు, పౌలు అడిగిన

ప్రశ్నలోని ఒక ముఖ్యమైన వివరాన్ని గుర్తించుదాం. దాన్ని తిరిగి చూడు: "విననివానిని ఎట్లు విశ్వసించుదురు?" (10:14బి). "ఎవనిని గూర్చి వారు వినలేదో ఆయనయందు వారు ఎలా విశ్వసిస్తారు?" (KJV; NIV లను చూడు), కాని గ్రీకు మూల వాక్యం యొక్క అక్షరార్థమైన తర్జుమా – "విననివానిని ఎట్లు విశ్వసించుదురు?" "క్రీస్తు వాక్యమును" మనం ప్రకటిస్తున్నప్పుడు, క్రీస్తు మన ద్వారా ప్రకటిస్తున్నారనేది పౌలు మనస్సులో ఉండియుండవచ్చు. ప్రకటించే ప్రయాణంలో ప్రభువు తన శిష్యులను పంపినప్పుడు, "మీ మాట వినువాడు నా మాట వినును, మిమ్మును నిరాకరించువాడు నన్ను నిరాకరించును" అని అన్నారు (లూకా 10:16ఎ). Jim McGuiggan యిలా రాశాడు,

> సమాధానపడుడని ప్రజలతో తన వర్తమానికుల ద్వారా విన్నవించుకునేది క్రీస్తే. అది నమ్మశక్యము గాని ఆలోచన కాదా?! ఆదేశింపబడిన ప్రకటనకు అది ఘనతను యివ్వదా? (కాదు, అది ఘనతకంటే ఎక్కువైనది! భయంకరమైన శోభ) నిజమైన ప్రకటనలో తనయందు నమ్మికయుంచుడని క్రీస్తు ప్రజలకు విన్నవిస్తున్నారు.[6]

(4) దేవుని సంకల్పం ప్రకారం, సువార్త సందేశానికి ప్రత్యుత్తరం విధేయతతో కూడిన విశ్వాసం. మన మూల వాక్యంలోని మొదటి ప్రశ్నకు యిది మనలను తోడుకొని వస్తుంది: "వారు విశ్వసింపనివానికి ఎట్లు ప్రార్థన చేయుదురు?" (14ఎ వచనం; నొక్కి చెప్పింది నాది). "కాగా వినుటవలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును" అని పౌలు చెప్పిన మాటను జ్ఞాపకం ఉంచుకో (17 వచనం). యథార్థమైన హృదయములతో మనం సువార్తను శ్రద్ధగా విన్నట్టయితే – కేవలం మేధావి అభ్యాసం వలె కాకుండ – అప్పుడు విశ్వాసం ఫలితంగా వస్తుంది. రోమా పత్రిక యొక్క ప్రాముఖ్యమైన భావనకు యిది మనలను తెస్తుంది. "నేను ఆయననని [మెస్సీయనని] మీరు విశ్వసించినయెడల మీరు మీ పాపములోనే యుండి చనిపోవుదురని" (ప్రభువైన) యేసు చెప్పారు (యోహాను 8:24).

రోమా 10:14లోని నమ్మకం మృతమైన, నిష్ఫలమైన విశ్వాసం కాదు (యాకోబు 2:17, 26 చూడు); అది సజీవమైనదియు, చురుకైనదియు, విధేయతతోకూడిన విశ్వాసమై యుంది. మన మూల వాక్యంలోని వచనం 16 చూడు, ఆలాటి విశ్వాసం లేనివారిని గూర్చి అది మాట్లాడుతుంది: "అయినను అందరు సువార్తకు లోబడలేదు– '**ప్రభువా,** మేము తెలియజేసిన సమాచారమెవడు నమ్మెను' అని యెషయా చెప్పుచున్నాడు గదా?" "లక్ష్యపెట్టు" అనే మాట *hupakouo*నుండి తర్జుమా చేయబడింది (*akouo* ["వినుట"] ప్లస్ *hupo* ["క్రింద"]).[7] *Hupakouo* లోబరచుకొనుటయందు, విధేయత యందు ఫలించేలా అంగీకరించు, వినుటను సూచిస్తుంది. CJB 16వ వచనాన్ని యిలా తర్జుమా చేస్తుంది: "వారు అందరు శుభవార్తకు శ్రద్ధను కనుపరచి లోబడినవారు కారు." "లోబడు" అనే పద రూపాలను రోమా 10:16లోని *hupakouo* అనే పదాన్ని అనేక తర్జుమాలు వాడతాయి (KJV; NRSV; NKJV; McCord).[8]

వచనం 16లోని *hupakouo*ను NASB "లోబడు" అని ఎందుకు తర్జుమా చేయలేదో నాకు తెలియదు. రోమా పత్రికలోని యితర భాగాల్లో, ఆ పదం యొక్క ఆ యా రూపాలను "విధేయుడు" మరియు "విధేయత" అని NASB తర్జుమా చేస్తుంది (1:5; 6:17; 16:26), అయితే యిక్కడ మాత్రం అలా చేయలేదు. సందర్భంలో, "లక్ష్యపెట్టు" అనే పదం "వినుట," "విశ్వసించుటకు" విధేయత అనే భావాన్ని స్ఫురింప జేస్తుందని తర్జుమాదారులు తలంచియుండవచ్చు. కారణమేమైయున్నా, వచనం 16 మొదటి భాగం KJV అక్షరార్థమైన తర్జుమా అయ్యున్నట్టు మనస్సులో ఉంచుకోవాలి: "అయితే వారందరు సువార్తకు లోబడలేదు."[9]

అది వాస్తవమైయున్నందున, "లోబడు" మరియు "నమ్ము" అనే పదాలను పర్యాయములుగా రోమా 10:16 ఉపయోగించడం గమనార్హం (యితర ఉదాహరణల కొరకు, యోహాను 3:36; హెబ్రీయులకు 3:18, 19లను చూడు). మరల, KJVని ఆలోచించుదాం: "అయితే వారందరు సువార్తకు లోబడలేదు ఎందుకంటే **ప్రభువా,** మేము తెలియజేసిన సమాచారమెవడు నమ్మెను అని [యెషయా] చెప్పుచున్నాడు." విశ్వాసమువలన నీతిమంతులుగా తీర్చబడడాన్ని గూర్చి వేరే చోట్ల చెప్పేదానితో యిక్కడ పౌలు మాటలు అనుగుణంగా ఉన్నాయి. మనం విశ్వాసపు ఆధారం మీద రక్షింపబడతాం, కాని కంపించే, చురుకైన విశ్వాసం. Larry Deason యిలా రాశాడు, "రోమా 10లోని పౌలు పాయింటు 'విధేయత' యొక్క అవసరతతో, 'విశ్వాసమువలననైన నీతికి' తారతమ్యాన్ని చూపడం లేదు, కాని (చట్టం యొక్క క్రియల మీద) తనమీద ఆనుకొనడానికిని క్రైస్తవుడు నీతిని సమీపించుటలో (విధేయతతో కూడిన విశ్వాసం మీద) క్రీస్తు మీద ఒరగడానికిని వ్యత్యాసాన్ని తేటగా చూపుతున్నాడు."[10]

"విధేయతతో కూడిన విశ్వాసంలో" ఇమిడియున్నదేమి (16:26; 1:5 చూడు)? పౌలు మారుమనస్సు (2:4), ఒప్పుకొనుట (10:9, 10), బాప్తిస్మం (6:3–6), శరీరము ననుసరింపక ఆత్మననుసరించియే నడుచుకొనుట (8:4) అనే విషయాలను చర్చించాడు. దేవుని ఏర్పాటులోని చివరి మెట్టులో యిదంతా చేర్చబడింది.

(5) ఈ ఏర్పాటులో చివరిది ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయడం. " 'ప్రభువు నామమునుబట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును' " అనే కొటేషన్‌తో వచనాలు 14, 15 తొలి పలుకులుగా నిలిచాయి (13 వచనం; నొక్కి చెప్పింది నాది; యోవేలు 2:32). మన విశ్వాసము ఆ యా వాస్తవాలను కేవలం మానసికంగా అంగీకరించడం కాదు, అది హృదయపూర్వకమైన ప్రత్యుత్తరమైయున్నది (9, 10 వచనాలు). యేసును గూర్చిన సువార్త విశేషమునకు మరియు ప్రభువునకును ఆయన మార్గంవైపుకు తిరుగుటయందు ఫలిస్తుంది. 10:13కు సంబంధించి "ప్రభువు నామమునుబట్టి ప్రార్థనచేయుట" అనేదానిలో చేర్చబడినదాని విషయం చర్చించాం.

దేవుని పరిపూర్ణమైన ప్లాన్ యొక్క దృశ్యమంతటిని మనం చూడ సిద్ధంగా ఉన్నాం:

(1) దైవికమైన ఆదేశం

↓

(2) సువార్త ప్రకటన

↓

(3) గ్రహింపుతో అంగీకారంతో వినుట

↓

(4) విధేయతతో కూడిన విశ్వాసం

↓

(5) ప్రభువు నామమునుబట్టి ప్రార్థన చేయుట

(4) లేకుండ (5) సాధ్యం కాదు, (3) లేకుండ (4) సాధ్యం కాదు – అంటూ (1) యొద్దకు వెళ్లడమే. ఇక్కడ కన్పించే ప్రాథమిక సత్యమేమంటే, సువార్త ప్రకటించే వారికి దైవికమైన ఆదేశముంది. దేవుడు తన సంకల్పాన్ని గమనంలో ఉంచాడు. ఇది అటు యూదులు, యిటు అన్యజనుల కొరకైన ఏర్పాటు (12 వచనం). ఈ విధంగా, ఇశ్రాయేలు రక్షణ కొరకు దేవుడు ఏర్పాటు చేశాడు.

**వ్యక్తిగతమైన (ప్లాన్) ఏర్పాటు (13–17 వచనాలు)**

మానవ రక్షణ కొరకు యిది దేవుని సంకల్పమైయుంది. అది పరిపూర్ణమైన ఏర్పాటు, ప్రతి ఆత్మ యొక్క రక్షణ దీని ఫలితమైయుండవచ్చు. అయినా, ప్రతి ఆత్మయు రక్షణ పొందదు. అందువలననే దేవుడు పరిపూర్ణమైన (ప్లాన్) ఏర్పాటునిచ్చాడు – అయితే ఏమయ్యింది అని దీని తలరాతలోనే అడిగాం: ఆ ప్రశ్నకు జవాబును కొంచెం సేపట్లో చర్చిస్తాం; కాని దానికి ముందు, మనం యిప్పుడే చదివిన వచనాలకు అధికమైన వర్తింపులను చేద్దాం.

ఈ వచనాలు తరచుగా మిషన్ వర్క్ ప్రోత్సహించడానికి ఉపయోగింపబడతాయని ముందుగా గమనించాం. ఆ సందర్భంలో, "పంపుట" అనే మాటమీద సాధారణంగా నొక్కి చెప్పడం జరుగుతుంది: "మనం పంపితేనే గాని మిషినెరీలు ఉండరు [వారిని ఆర్థికంగా సపోర్టు చేయడంతో సహా]." అయినా, సందర్భంలో, దేవుడు ఆదేశించేది ("పంపడమనేది") ప్రజలు ఉపదేశించి ప్రకటించడానికి సంబంధించిందని నేనంటాను. స్థానికంగానేమి, యితర దేశాల్లోనేమి మిషన్ వర్క్ చేయడానికి యిందులో ప్రోత్సాహం లేదని దాని అర్థమా, కాదు. ఈ వచనాలలో సువార్త చేయడానికి శక్తివంతమైన భావాన్ని కలిగించేది ఉంది.

దేవుని ఏర్పాటు యొక్క దృశ్యాన్ని మరోసారి చూడు. మానవ జాతిని రక్షించడానికి యిదే

దేవుని ఏకైక సంకల్పమైయుంటుందని గ్రహించు. మన పాఠం యొక్క ఆరంభంలో, నేనైతే ప్లాన్ B, C లేక Dకి మార్చుకోవలసి వస్తుందని ప్రస్తావించాను. దేవునికైతే B, C లేక D ప్లాన్ లేదు, ప్లాన్ A మాత్రమే ఉంది: బాధ్యతగల ప్రజలు విని, విశ్వసించి, లోబడునట్లు సువార్త ఉపదేశింపబడవలసియుంది.

నశించినవారిని రక్షణలోనికి నడిపించడానికి మత ప్రపంచం పలు విధములగు మానవ కల్పిత పద్ధతులను పన్నారు (అందులో "పరిశుద్ధాత్మ నేరుగా పని చేసే పద్ధతి" అని చెప్పబడేది కూడ చేర్చబడింది). మనం జాగ్రత్తగా లేకుండే, వేరైన ఏర్పాట్లను కల్పించే దోషం చేసినవారమైయుంటాం. దశాబ్దాలుగా నేను ప్రకటించేదానిలో, ఎక్కువ బాప్తిస్మాలు, పెద్ద ఎత్తున సంఘాభివృద్ధి "హామీ యిచ్చే" అనేక పద్ధతులను గూర్చిన ప్రతిపాదనలను నేను విన్నాను. ఈ పద్ధతులు కొన్నింటిలో సుకృతాలున్నాయి, కాని చెప్పబడినవన్నీ చేసినా, వాక్యం వినుటవలన విశ్వాసము కలుగును అనే వాస్తవంనుండి ఎన్నడూ దృష్టిని మరల్చకూడదు. సువార్త ప్రకటింపబడనియెడల, విశ్వాసం ఉండదు గనుక రక్షణ కూడ ఉండదు.

పలు సంవత్సరాల క్రిందట "లైఫ్‌స్టైల్ ఇవాంజిలిజం" అంటూ ప్రజలు ఉబలాట పడి పోయారు. ఈ విధానం మీద నేను పుస్తకాలు చదివాను, క్లాసులు కూడ ఉపదేశించాను. ఇది దాన్ని మెచ్చుకోవలసిన పద్ధతే. వారికి సువార్త ప్రకటించునట్లు యిది మనకు, యితరులకు వంతెనలు నిర్మిస్తుంది. అయినా, కేవలం "క్రైస్తవ జీవిత విధానాన్ని" జీవించడంతోనే మనం గ్రేట్ కమీషన్ నెరవేర్చుతామని కొందరు తీర్మానించగా నేను భయపడ్డాను. మనం క్రైస్తవ జీవితాలు జీవించకుండ మన సందేశాన్ని ప్రజలు వినగోరరు అనేది నిజమే. అయినప్పటికిని, ఒకడు క్రైస్తవ జీవితం జీవించుతున్నంత మాత్రానే యితరులలో విశ్వాసం రాదు. అది క్రీస్తును గూర్చిన సందేశం వినుటవలన కలుగుతుంది. ఇతరులకు ఉపదేశించే ఏ పద్ధతిని, ఏ విధానాన్ని అనుసరించినా, అంతంలో, మాటల్లో యేసు యొక్క సందేశాన్ని వారికి చెప్పవలసియుంది.

వెళ్లడానికి ప్రభువు మనకు "మార్చింగ్ ఆర్డర్స్" యిచ్చారు (మత్తయి 28:18–20; మార్కు 16:15, 16). ఆయన ఆదేశాన్ని కొనసాగించడానికి రోమా 10:14, 15 అధికమైన ప్రోత్సాహాన్ని యివ్వాలి. "సంఘం యొక్క ఉద్దేశాల్లో ఒకటి పరలోకపు జనాభాను వృద్ధి చేయడమైయుంది"[11] అని Dale Hartman ఒకసారి అన్నాడు. ఆ ఉద్దేశాన్ని మనం నెరవేర్చుతున్నామా?

## యూదులకు సమస్య ఉంది (10:16-21)

### సమస్య పరిశీలించబడింది (16, 17 వచనాలు)

మన మూలవాక్యం యొక్క ప్రధానాంశంనొద్దకు వద్దాం: యూదులను రక్షించడానికి దేవునికి పరిపూర్ణమైన ఏర్పాటు ఒకటుంది. విషాదకరంగా, యూదులు వినడానికి నిరాకరించారు, నమ్మడానికి నిరాకరించారు, ప్రభువైన యేసుకు లోబడ నిరాకరించారు. 16వ వచనం యిలా ఆరంభమౌతుంది, "అయినను, అందరు సువార్తకు [శుభవార్తకు]

లోబడలేదు [లక్ష్యపెట్టలేదు]" (16ఎ వచనం). సందర్భంలో, "వారు" అన్నది యూదులను సూచిస్తుంది (NIV చూడు). "వారందరు శుభవార్తను లక్ష్యపెట్టలేదు" అనేది నిజం కంటె తక్కువ ప్రతిపాదనయై ఉంది ఎందుకంటే ఇశ్రాయేలులో చిన్న శాతం ("శేషం"; 9:27) సువార్తకు లోబడ్డారు.

దేవునికి యిదేదో వింతగా లేదు అని పౌలు దీన్ని తేటపరచాడు: " 'ప్రభువా, మేము తెలియజేసిన సమాచారమెవడు నమ్మెను' అని యెషయా చెప్పుచున్నాడు గదా?" (10:16బి). యెషయా 53లోని ఆరంభపు వచనంనుండి ఈ కొటేషన్ వచ్చింది, మెస్సీయ శ్రమనొందిన సేవకునిగా చిత్రించిన గొప్ప అధ్యాయమది. శక్తివంతుడు విజయశాలియైన వీరుడుగా యూదుల్లో అనేకులు మెస్సీయాను గూర్చి తలంచారు. ఈ హేతువుచేత యెషయా 53 మెస్సీయకు సంబంధించిన అధ్యాయమని అనేకమంది యూదులు నమ్మలేకపోయారు, అయితే అపొస్తలుల కార్యములు 8:32-34 చూడు. అదే రకమైన పరపక్ష ద్వేషము చివరికి ఆయన ప్రత్యక్షమైనప్పుడు, మెస్సీయ (యేసు)ను నిరాకరించేలా చేసింది (యోహాను 12:37-41 చూడు).

రోమా 10:13-15లో వివరించబడిన ఏర్పాటు యొక్క దృష్టి క్లుప్తంగా వచనం 17లో పౌలు యిచ్చాడు: "కాగా [అంగీకారంతో] వినుటవలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును." అది పరిపూర్ణమైన ఏర్పాటు, అయితే ఈ ఏర్పాటును ఎవరు చిక్కుపెట్టారు? యేసు యొక్క సందేశాన్ని తీక్షణంగా ఆలకించ నిరాకరించి యూదులే ఈ తప్పు చేశారు. ఆయన భూనివాస కాల పరిచర్యలో, యేసు యెషయా 6:10నుండి కోట్ చేశారు: "ఈ ప్రజలు కన్నులార చూచి, చెవులార విని, హృదయముతో గ్రహించి మనస్సు త్రిప్పుకొని నావలన స్వస్థత పొందకుండునట్లు వారి హృదయము క్రొవ్వినది, వారి చెవులు వినుటకు మందములైయున్నవి. ... మీరు వినుట మట్టుకు విందురు గాని గ్రహింపనే గ్రహింపరు ..." (మత్తయి 13:15). తన జత ఆటగాడి మాట వినబడకుండునట్టు చెవులు మూసికొనిన బాలుని పోలి కొందరు యూదులున్నారు.[12] మరికొందరైతే నావలె ఏదో పనిపై ఉండి వినిపించుకొనని వానివలె ఉండవచ్చు.[13] కారణం ఏమైయున్నా సరే, యూదులు వినడంలో తప్పిపోయారు గనుక నమ్మడంలో తప్పిపోయారు.

**ఆక్షేపణలకు బదులు చెప్పబడింది (18-21 వచనాలు)**

దేవుడు వారిని నిరాకరించడంలో వారిదే తప్పు అని యూదులు అంగీకరించడం కష్టమని పౌలుకు తెలుసు. అందువలన, ఎవరైనా చేయజూచే ఆక్షేపణలను పౌలే వ్యక్తపరచు తున్నాడు. మొదటిది, యూదులకు వినే అవకాశం లేకుండపోయింది అనేది కావచ్చు: "వారు వినలేదా?" అన్న తక్షణమే (రోమా 10:18ఎ). "వారు విన్నారు గదా?" (18బి వచనం) అని పౌలు బదులిచ్చాడు, మరియొక లేఖన భాగాన్ని కోట్ చేశాడు: "వారి స్వరము భూలోకమందంతటికిని, వారి మాటలు భూదిగంతములవరకును బయలువెళ్లెను" (18సి వచనం). ఈ కొటేషన్ కీర్తన 19:4నుండి తీయబడింది. సందర్భం సూర్య, చంద్ర, నక్షత్రముల సార్వత్రిక సాక్ష్యమును సూచిస్తుంది. ఆకాశ జ్యోతులు ఎంతో

విస్తారంగా వెలుగును వెదజల్లుతున్నట్టే, సువార్త ప్రకటన కూడ జరుగుతున్నట్టు కీర్తన 19 భాషను పౌలు ఉపయోగించాడు.

"భూలోకమందంతటికిని," "భూదిగంతములవరకు" అనే ప్రయోగాలవలన, పౌలు రోమా పత్రిక వ్రాసేనాటికే వీలైన ప్రాంతాలన్నిటిలో సువార్త ప్రకటింపబడిందని అర్థం కాదు. ఈ పత్రికలో తరువాత అతడు స్పెయిన్‌కు వెళ్లాలనియున్నాడు (రోమా 15:28), క్రీస్తు "నామము అక్కడ అప్పటికి తెలియబడని" దేశమైయున్నట్టు పౌలు మాట్లాడాడు (20 వచనం). రోమా 10:18లోని పద ప్రయోగం సువార్త వినడానికి యూదులకు అవకాశం యివ్వబడిందని స్థాపించడానికే. ఆ కాలంలో, యూదుల్లో అనేకులు మధ్యధరా సముద్రపు చుట్టు ప్రక్కల నివసించారు, ఆ ప్రాంతంలోని దాదాపు సగం భాగానికి పౌలే సువార్తను ప్రకటించాడు.

పౌలు ఎదురు చూచిన రెండవ ఆక్షేపణ ఏమంటే, యూదులు వినినప్పటికిని, ఏమి సంభవించుతున్నదో వారు నిజంగా అర్థం చేసికోలేదు. ఈ హేతువును బట్టి, మానవ తర్కం ప్రకారం, వారు బాధ్యులుగా ఎంచబడరట: "మరియు నేను చెప్పున దేమనగా, ఇశ్రాయేలుకు తెలియకుండెనా?" (19ఎ వచనం). దీనికి పౌలు జవాబేమంటే, అది వారికి తెలిసియుండాలి వారు దానిని గ్రహించియుండాలి ఎందుకంటే జరిగింది ప్రతిదీ లేఖనములయందు ముందుగా ప్రవచింపబడింది.

పౌలు యిలా అన్నాడు, " 'జనము కాని వారివలన మీకు రోషము పుట్టించెదను, అవివేకమైన జనమువలన మీకు ఆగ్రహము కలుగజేతును' " అని "మొదట" మోషే చెప్పుచున్నాడు (19బి వచనం). ఇది ద్వితీయోపదేశకాండము 32:21నుండి కొటేషన్. వారి కృతజ్ఞత లేమికిని, అవిధేయతకును మోషే వారిమీద మోపుతున్న నేరంలో యిది భాగము. ఇశ్రాయేలును అణచి శిక్షించడానికి దేవుడు అన్య దేశాలను ఉపయోగించు కుంటాడని మోషే ప్రవచించాడు. "Not a nation" అనే ప్రయోగంలో, హోషేయ 1:10లోని భావం వంటిదానిని పౌలు చూచాడు. "జనము కానివారిని" అని రోమా 10:19లో సూచించింది "నా ప్రజలు కానివారు" అని రోమా 9:26లో పిలువబడ్డారు – అంటే అన్యజనులని (అర్థం). యూదులకు సంబంధించినంతమట్టుకు, అన్యజనులు "గ్రహింపులేనివారని." (2:19 మీద కామెంట్స్ చూడు.)

తరువాత అధ్యాయంలో, అన్యజనులను అంగీకరించడంవలన యూదులను విధేయతకు ప్రేరేపించాలని దేవుడు ఎలా ప్లాన్ చేశాడో పౌలు విస్తరించి పలికాడు (11:11, 13, 14 గమనించు). ఇక్కడ, దేవుడు అన్యజనులను అంగీకరిస్తే అది యూదులకు షాకు కానవసరం లేదు ఎందుకంటే ఆ విషయాన్ని మోషే ముందుగా చెప్పాడని అతడు సాధారణంగా చెప్పుతున్నాడు. "గ్రహింపు లేనివారు" అనే ప్రయోగంలో గుప్తమైనదేదైనా ఉండాలి: అన్యజనులు "గ్రహింపులేనివారని" చెప్పబడినవారే దేవుని సంకల్పం యొక్క గ్రహింపుకు రాగలిగినట్లయితే, దేవునిచే ఏర్పరచబడిన ఉపదేశకుల వరుసచే దీవించబడిన యూదులు – ఎంతగా దాన్ని అర్థం చేసికోగలిగియుండాలో. గనుక వారు నిరుత్తరులైయున్నారు.

పౌలు మరోసారి పాత నిబంధననుండి కోట్ చేస్తున్నాడు: "మరియు యెషయా

తెగించి, 'నన్ను వెదకనివారికి నేను దొరికితిని; నన్ను విచారింపనివారికి ప్రత్యక్షమైతిని' అని చెప్పుచున్నాడు" (10:20). ఈ కొటేషన్ యెషయా 65:1ది. అసలైన మూలవాక్యంలో, ఆ మాటలు తిరుగుబాటు చేసిన ఇశ్రాయేలీయుల సందర్భమైయుండ వచ్చు. అన్యజనులకు వర్తింపజేయు సందర్భం ఉన్నట్టు పౌలు గుర్తిస్తున్నాడు. 9:30లో ఉపదేశించిన సత్యాన్ని పౌలు మరోసారి అంటున్నాడు: "నీతిని వెంటాడని," "దేవుని వెదకని" అన్యజనులు ఉభయులను కనుగొన్నారు ఎందుకంటే, సువార్త సందేశాన్ని వారు తమ హృదయాలను తాకనిచ్చారు.

సువార్త వినే అవకాశము యూదులకు కలిగినట్టయితే, వారు దేవుని ఏర్పాటును అర్థం చేసికోగలిగియున్నట్టయితే యిక సమస్య ఏముంది? సమస్యను సాధారణంగా చెప్పాలంటే, యూదులు మొండికి తిరిగిన తిరుగుబాటు జనులు. పౌలు మరొక కొటేషన్ యెషయానుండి వాడాడు: " 'అవిధేయులై యెదురాడు ప్రజలకు నేను దినమంతయు నా చేతులు చాచితిని' " (10:21). ఇది యెషయా 65:2నుండి (పౌలు ముందు కోట్ చేసిన వచనం తరువాతది). ఇశ్రాయేలు జాతీయ చరిత్ర చదువు. అది అవిశ్వాసము అవిధేయత యొక్క కథయే. ఇశ్రాయేలీయులు మానక, దేవుని హృదయాన్ని పగులగొట్టుతునే ఉండిరి. వారు గతంలో ఉన్నట్టే, వారి విమోచన కొరకైన దేవుని ఏర్పాటు విషయంలో పౌలు దినాల్లో కూడ ఉంది. NASB వారిని "obstinate" అంటే "మొండికి తిరిగినవారని" అంటుంది. "వారు నాకు అవిధేయులైయుంటూ నాతో వాదిస్తున్నారు" అని NLT అంటుంది.

యూదుల నిరీక్షణ ఏదైనా ఉందా? యెషయానుండి కొటేషన్ మాటలను నిర్లక్ష్యం చేయకు: "... దినమంతయు నా చేతులు చాచితిని ..." తిరుగుబాటు చేస్తున్న తన కుమారుని ఆహ్వానించడానికి సిద్ధంగా ఉండి, సహనముతో తన చేతులు చాపియుంచిన తండ్రిగా దేవుడు చిత్రింపబడ్డాడు. యూదులు దేవునియొద్దకు తిరిగి వచ్చి ఆయన ఏర్పాటు అంగీకరించినట్టయితే, ప్రేమగల తన హస్తములతో ఆయన వారిని ఆలింగనము చేసికొంటాడు. రోమా 11 మీద మన పఠనంలో దీనిమీద ఎక్కువ యింకా చెప్పవలసి యుంది.

## ముగింపు

దేవుడు ఒక (ప్లాన్) ఏర్పాటును తయారుచేశాడు – మానవ రక్షణ కొరకు – పరిపూర్ణమైన ప్లాను అది.[14] విషాదకరంగా, నాడేమి, నేడేమి యూదులు విశ్వసించి విధేయులగుటకు మొండికి తిరిగారు. అయినా, యూదులవైపు నేరారోపణ చేసే వ్రేలును గూర్చి మనం జాగ్రత్తగా ఉందాం. మనం వ్యక్తిగతమైన వర్తింపు చేసికోవాలి. నేను "సువార్త విని ... క్రీస్తునందు విశ్వాసముంచి ... క్రీస్తువారి ఆజ్ఞలకు లోబడియున్నానా?" అంటూ ప్రతి ఒక్కరు తననే ప్రశ్నించుకోవాలి. విశ్వమంతటిలోను దేవుడు కోరిన చోట ఉండని, దేవుడు కోరుకున్నది చేయనిది ఒకే ఒక నరుడు అని యిటీవల Dale Hartman అన్నాడు.[15] సూర్య, చంద్ర నక్షత్రాదులు, వాటికి దేవుడు ఏర్పరచిన వలయంలో ఆకాశమందు పయనిస్తాయి. వృక్షములు, జంతువులు కూడ ఎలా ఉండడానికి దేవుడు

వాటిని నిర్మించాడో అలా అవి ప్రవర్తిస్తాయి. కేవలం నరుడు మాత్రమే దేవుడు ఉండమని కోరినట్టు ఉండడు మరియు దేవుడు వాని కోరినట్టు చేయడు. నీ సంగతి ఏమిటి? దేవుడు ఎలా ఉండమని నిన్ను కోరాడో నీవు అలా ఉన్నావా? దేవుడు కోరినదానినే నీవు చేస్తున్నావా?

---

## సువార్తికులకు, ఉపదేశకులకు నోట్సు

దేవుని ఏర్పాటు యొక్క దృశ్యాన్ని ప్రదర్శించు – చాక్‌బోర్డు మీద వ్రాయి – పేపరు మీద గాని, కార్డుమీద గాని వ్రాయి. పాఠం కొనసాగేకొలది దాన్ని మాటిమాటికి చూపవచ్చు.

ఈ పాఠంలో, వ్యక్తిగత సువార్తను నేను నొక్కి చెప్పాను. రోమీయులకు మీద John R. W. Stott వ్యాఖ్యానాలలో, 9నుండి 11 అధ్యాయాల్లో "సువార్త కొరకైన చట్టం Manifesto" అన్నాడు.[16] అందరు నశించిపోయారు, అందరు వినవలసిన అవసరముంది. అందరు సువార్తను యితరుల రక్షణ కొరకు పంచుతూ దేవుని మహిమపరచాలి. అతని ఉద్దేశాన్ని సువార్త చేసే పాఠం కొరకు వాడుకోవచ్చు.

---

సూచనలు

[1]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 560. [2]Ibid., 481. [3]రోమా, 1 పుస్తకం "అసలు విషయం (1:16, 17)" మీద "సువార్త" పాఠాన్ని చూడు. [4]KJV "దేవుని వాక్యము" అని ఉంది. "క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును" "క్రీస్తును గూర్చి దేవుని వాక్యము" అనే సందేశంగా ఆలోచింపవచ్చు. [5]James D. G. Dunn, *Romans 9-16,* Word Biblical Commentary, vol. 38b (Dallas: Word Books, 1988), 623. [6]Jim McGuiggan, *The Book of Roman*s, Looking Into The Bible Series (Lubbock, Tex.: Montex Publishing Co., 1982), 312. [7]Vine, 438. [8]విధేయతకు సంబంధించి ఏ సూచనయైనా దాన్ని *hupakouo*లోనుండి తొలిగించాలని కొన్ని తర్జుమాలు (ప్రత్యేకించి ఒక మనిషి తర్జుమాలు) ప్రయత్నించాయి – అయినా అది అక్కడుంది. [9]2 థెస్సలొనీకయులకు 1:8 NASBలో "సువార్తకు లోబడని" అనే ప్రాథమిక గ్రీకు తర్జుమా ఉంది. "ఉపదేశ క్రమము (6:3–6, 17, 18)"లో "సువార్తకు లోబడుటను" గూర్చి పరిచయం చూడు, రోమా, 2 పుస్తకం. [10]Larry Deason, *"The Righteousness of God": An In-depth Study of Romans,* rev. (Clifton Park, N.Y.: Life Communications, 1989), 260.

[11]Dale Hartman, sermon preached at Eastside church of Christ, Midwest City, Oklahoma, 16 November 2003. [12]నీ శ్రోతలకు వర్తించే ఉదాహరణను ఉపయోగించు. మా దేశములో చెవులో ఇయర్ ఫోన్ పెట్టుకొని వినోద సంగీతాన్ని వింటున్న యౌవనులు యితరులు చెప్పేది వినిపించుకోరు అనే ఉదాహరణను సూచిస్తాను. [13]నా జీవితమంతటిలో, మరి దేనికంటెను యిది నాకు ఎక్కువ కలతను కలిగించింది. [14]ఆ ఏర్పాటును నీవు రివ్యూ చేయవచ్చు. [15]Dale Hartman, sermon preached at Eastside church of Christ, Midwest City, Oklahoma, Spring 2005. Brother Hartman "నరుడు" అనే పదమును స్త్రీ పురుషులిరువురిని సూచించే పదంగా ఉపయోగించాడు. [16]John R. W. Stott, *The Message of Romans: God's Good News for the World,* The Bible Speaks Today series (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1994), 313-15.